**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.23.10.2018.**

## పగటి సమయాల్లో ఇళ్ళలో దొంగతనాలు చేసిన రెండు కేసులలో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.764/2014 సెక్షన్ 454, 380 ఐ.పి.సి, సి.సి.నెం.4344/2018, మరియు 763/2014 సెక్షన్ 454, 380 ఐ.పి.సి, సి.సి నెం.744/2015** కేసులలో నిందితుడైన హైదరాబాద్, ఓంకార్ నగర్, ఎల్.బి.నగర్‌కు చెందిన ఆవుల కిరణ్ కుమార్(30)పై ది.23.10.2018న 1వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు మొదటి కేసులో సంవత్సరం సాదారణ జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా, జరిమానా కట్టని పక్షంలో మూడు నెలలు సాదారణ జైలుశిక్ష విదించడమైనది మరియు రెండవ కేసులో తొమ్మిది నెలలు సాదారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

మొదటి కేసుకు సంబంధించి మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రజాశక్తినగర్, సాయికిరణ్ అపార్ట్‌మెంట్‌లో ది.07.11.2014న పై నిందితుడు పగటి సమయంలో ఇంటిలోకి ప్రవేసించి ఎవరికీ అనుమానం రాకుండా ఇంటిలోని బంగారుపు వస్తువులు, దుస్తులు మరియు నగదును దొంగిలించడం జరిగింది.

రెండవ కేసుకు సంబంధించి మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రజాశక్తి నగర్, సాయికిరణ్ అపార్ట్‌మెంట్‌లో ది.07.11.2014న పై నేరం చేసిన ఇంటి ప్రక్కని ఇంటి తాళాంను విరగకొట్టి ఇంటిలోకి ప్రవేసించి ఎవరికీ అనుమానం రాకుండా ఇంటిలోని బంగారుపు వస్తువులు, దుస్తులు మరియు నగదును దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన పై రెండు దొంగతనం కేసులలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ బి.గుణరామ్ గారు కేసులు నమోదు చేయగా ఇన్‌స్పెక్టర్ శ్రీ యమ్.వి.వి.జగన్‌మోహన్ రావు గారు దర్యాప్తు చేయగా ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.ఉమామహేశ్వర రావు గారు చార్జిషీటును దాకలు చేయడమైనది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన హైదరాబాద్, ఓంకార్ నగర్, ఎల్.బి.నగర్‌కు చెందిన ఆవుల కిరణ్ కుమార్(30)ను అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితుడైన హైదరాబాద్, ఓంకార్ నగర్, ఎల్.బి.నగర్‌కు చెందిన ఆవుల కిరణ్ కుమార్(30)పై నేరం రుజువు కావడంతో 1వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ పి.బాల వెంకట కోటేశ్వర రావు గారు ది.23.10.18న నిందితునకు మొదటి కేసులో సంవత్సరం సాదారణ జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా, జరిమానా కట్టని పక్షంలో మూడు నెలలు సాదారణ జైలుశిక్ష విదించడమైనది మరియు రెండవ కేసులో తొమ్మిది నెలలు సాదారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --